జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175631, 9908327950
7989694528, 9440231967

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
సోమవారం, 24, జూన్ 2024 | 2 పేజీలు



విప్లవోద్యమ దళపతి కామ్రేడ్ చంద్ర కృష్ణ మూర్తి (ఎల్లన్న)కి

# విప్లవ జోహార్లు



2లో..

# జులై నెల నుంచి మహాలక్ష్మి
# మహిళలకు రూ. 2,500



ప్రభుత్వం నుంచి ఏలాంటి పెన్షన్ లేని, కుటుంబంలోని, మహిళలకు మాత్రమే

2లో..

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 23 :**
తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికా రంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. ఇప్పటికే కొన్ని అమలు చేస్తుండగా మరికొన్నింటినీ అమలు చేసేందుకు ఆఫీసర్లు విధివిధానాలపై కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ,ఎలక్షన్ మేనిఫెస్టోలో మహి ళలకు పెద్దఎత్తున ప్రాధాన్య త కల్పించారు. వీటిలో మహిళల ఖాతాలో ప్రతి నెలా రూ.2,500 జమ చేస్తామని ప్రకటించారు. విశ్వసనీయమైన సమా చారం మేరకు ఈ స్కీంను జూలై నెల నుంచి ప్రారంభించనున్నట్టు తెలిసింది. అతి త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమా చారం. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, త్వరలో ఈ స్కీమ్ ప్రారంభిస్తామని పలు సందర్భాల్లో పేర్కొన్న సంగతి విదితమే. ఈ పథకం అమలుకు సంబంధించి అధికారులు ఇప్పటికే మార్గదర్శకాలను సిద్ధం చేశారు.

## త్వరలో ప్రతిష్టాపించే అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించిన గ్రామస్థులు



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 23 :** బోధన్ మండలం ఊటుపల్లి గ్రామంలో త్వరలోనే ప్రతిష్టాపించే అంబేద్కర్ విగ్రహాన్ని ఊటుపల్లి గ్రామస్తులు ఆదివారం అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. గ్రామంలో మొట్ట మొదటి సారిగా అంబేద్కర్ విగ్రహం ప్రతిస్టాపించే సందర్భంగా గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.రాజకీయ పార్టీల కతీతంగా గ్రామస్తులందరు కలిసి విగ్రహా ప్రతిష్టాపనకు సహకరించినందుకు అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టాపన కమిటీ సభ్యులు సంతోశం వ్యక్తం చేశారు.అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించిన గ్రామస్తులు ఆర్.పోశెట్టి,టప్పా సాయిలు, ఎం.రాములు,డివి.సంతోష్, ఎన్నువార్ గంగాధర్,బోయి నరేశ్, విస్లావత్ శ్రీనివాస్, వికార్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 23 :** తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. ఆదివారం రెంజల్ మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఆరు నెలల లోపే రాష్ట్ర ప్రజల, రైతుల సంక్షేమ ఎన్నికల హామీలు నెరవేర్చి చెప్పినట్టు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 6 గ్యారంటీ పథకాలలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. గత ప్రభుత్వంలో రైతుల కష్టాలు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేయడంతో పాటు ,అభివృద్ధి కొరకు రైతు భరోసా రైతు బీమా పథకాలను కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు సాయ రెడ్డి, ధనుంజయ్, సాయిబాబా గౌడ్, రాములు, గంగా కృష్ణ, అంజయ్య, వడ్డెక్క మోహన్, నరసయ్య, కార్తీక్, సాయిలు, రాకేష్, సద్దాం, సల్మాన్, కృష్ణ, గంగాధర్, అనిల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## విప్లవోధ్యమ దళపతి కామ్రేడ్ చంద్ర కృష్ణ మూర్తి (ఎల్లన్న)కి విప్లవ జోహార్లు

**సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ**

**సిరికొండ, జూన్ 23 (ప్రజా జ్యోతి):** విప్లవోధ్యమ దళపతి, ప్రజాపంథా ప్రతిఘటనోధ్యమ దళపతి కామ్రేడ్ చంద్ర కృష్ణ మూర్తి (ఎల్లన్న) అని ఆయన అమరత్వానికి విప్లవ జోహార్లు అని సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ అన్నారు. ఆదివారం నాడు సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో కామ్రేడ్ చంద్ర కృష్ణ మూర్తి (ఎల్లన్న) 23వ వర్ధంతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ చంద్ర కృష్ణ మూర్తి (ఎల్లన్న) చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి రెడ్ సెల్యూట్ తో జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పి. రామకృష్ణ మాట్లాడుతు....... విప్లవోద్యమంను కాపాడుకోవడానికి జీవితాన్ని త్యాగం చేసిన విప్లవ యోధుడు,రాష్ట్ర వ్యాపిత విప్లవోద్యమంలో అతివాదం,మితవాదంపై అలుపెరగని పోరాట స్ఫూర్తితో ముందునిలిచిన యుద్ధవీరుడుఅని ఆయన కొనియాడారు.ఒకవైపు అతివాదులు మావోయిస్టులు,మిత్రులు విమోచన పార్టీ, విప్లవప్రతి ఘాతకులు, ప్రజాప్రతిఘటన గ్రూప్ వాళ్ళు విప్లవోద్యమంపై సాయుధ దాడులు చేస్తుంటే విరోచితంగా సాయుధంగానే ఎదుర్కొని త్రిప్పి కొట్టిన ధైర్యశాలి కామ్రేడ్ చంద్రా కృష్ణమూర్తి(ఎల్లన్న) అని ఆయన అడవి ఉద్యమానికి ఆయువు పట్టులాంటివాడు అని, ఆయన నేటితరం విప్లవ శ్రేణులకు ఆదర్శ విప్లవ నేత అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్,సిపిఐఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, జి. సాయిరెడ్డి, మండల నాయకులు ఎం. లింబాద్రి, బి. కిశోర్, ఈ. రమేష్, ఎస్. కిషోర్, జె. బాల్ రెడ్డి, జె.. ఎర్రన్న, సాయిలు, శ్రీకాంత్, శ్రీనివాస్, బాల్ రాజ్, పిడియెస్యు మండల నాయకులు ఏ. ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.



## మారెమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా వుండాలి

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్**



**కోరుట్ల జూన్ 23 (ప్రజాజ్యోతి):** వర్షపు జల్లుల ప్రారంభం నుండే గ్రామ దేవతలను పూజించడంలో ప్రజలు ముందుంటారని అందులో భాగంగా మారెమ్మ తల్లి చల్లని దీవెనలతో ప్రజలను సుభిక్షంగా వుంచాలని కోరుతూ తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మారెమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని మాదిగ, మాల కుల సంఘాల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు ఊరేగింపుగా బోనాలతో వెళ్లి మారెమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈవేడుకల్లో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ పూర్వీకుల నుండి ఆనవాయితీగా కొలుస్తున్న మారెమ్మ దేవత కోరిన కోరికలు తీర్చడంలో ప్రసిద్ధి గాంచిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కుల సంఘ అధ్యక్షులు శనిగారపు రాజేష్, మోర్తాడ్ రాజశేఖర్, చిట్యాల ప్రభాకర్, చిట్యాల శ్రీనివాస్, చెట్పల్లి లక్ష్మణ్, కంబ నంది, పసుల కృష్ణ ప్రసాద్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్ కోసం దరఖాస్తుల స్వీకరణ

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 23 :** రెంజల్ మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కొరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. 6 తరగతి మరియు 10 తరగతిలో విద్యార్థులకు సీట్లు ఉన్నాయని అన్నారు. అలాగే ఇంటర్ ఫస్టియర్ లో ఎంపీసీ, బైపిసి, సిఇసి లో సీట్లు ఖాళీగా ఉన్నాయని వీటికి దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. 24వ తేదీన ఉదయం 10 గంటలకు పాఠశాలలో సంప్రదించి, విద్యార్థులకు సంబంధించిన ఆధార్ కార్డు, బోనఫైడ్, ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ని సన్మానించిన గుర్రాల మల్లేశం ముదిరాజ్



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన సందర్భంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ బాధ్యులందరు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో తరలివచ్చిన మత్స్యకారులు బండి సంజయ్ కి చేపలను అందించారు. కులవృత్తికి సంబంధించిన పలు వస్తువుల నమూనాలను కేంద్రమంత్రి బండి బండి సంజయ్ కి ఈ సందర్భంగా వారు బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులకు తాను అండగా ఉంటానని, ఏ లాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటన్నింటినీ పరిష్కరించడానికి శాయి శక్తుల కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు పోలు లక్ష్మణ్, కొలకాని నరసయ్య , భాష వేణి భాను ప్రకాష్, నెల్లి శ్రీనివాస్, బదానినరేందర్, అరిగెల రాజయ్య, కంకటి రాజారాం, చొప్పరి అంజయ్య, కుంభం మల్లయ్య, మ్యా కల తిరుపతి, తిప్పరి వేణి లక్ష్మణ్, జరిగే లతిరుపతి, పందుగ బాలు , మండల కనకయ్య, కీర్తి లక్ష్మణ్, బోయిని సంతోష్, జెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### జూలై, నెల నుంచి మహాలక్ష్మి

# మహిళలకు రూ. 2,500

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళా అకౌంట్లో నెలనెలా రూ.2,500 జమ కాను న్నాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి పెన్షన్లు పొందని కుటుంబా ల్లోని మహిళలకు మాత్రమే నగదు అందేలా నిబంధన లు తీసుకొస్తున్నట్లు సమా చారం. ఈ స్కీమ్ ద్వారా లబ్ధి పొందాలనుకునే వారికి ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టింది. దరఖాస్తుదారు తెలంగాణ నివాసియై వుండాలి. తప్పనిసరిగా కుటుంబానికి స్త్రీ యాజమని అయి ఉండాలి. అలాగే బీపీఎల్ కుటుంబానికి చెందినవారై ఉండాలి. దరఖాస్తుదారు తప్పని సరిగా వివాహం చేసుకోవా లి. ఒక కుటుంబం నుంచి ఒక మహిళ మాత్రమే పథకం ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుంది. దరఖాస్తుదారు కుటుంబం సంవత్సరానికి రెండు లక్షల కంటే తక్కువ కుటుంబ ఆదాయం కలిగి ఉండాలి. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటోంది. ఈ స్కీంపై సీఎం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవడమే మిగిలి ఉంది. సమాజంలో మహిళకు సాధికారత, ప్రోత్సాహం అందించడమే 'మహాలక్ష్మి' పథకం లక్ష్యం గా ప్రభుత్వం భావిస్తోంది. స్త్రీని శక్తిమంతం చేయడమే కాకుండా వారిని ఆర్థికంగా స్వతంత్రులను చేయడం ద్వారా వారి జీవన నాణ్య తను మెరుగుపరు స్తాయనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు, వారి జీవన శైలిని మెరుగు,పరచు,కోవ డం,తో పాటు ఆర్థిక స్థిరత్వా న్ని పొందడం, తద్వారా పేదరికాన్ని తగ్గించొచ్చు,నే ఆలోచనతో ఈ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకురా ర్పణ చేసింది.